RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

శనివారం 19 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 375 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 76740 77551**

## ఆర్టీసీలో ఎన్నికల నగారా



- గుర్తింపు సంఘాల ఎలక్షన్ షెడ్యూల్ విడుదల
- ఎనిమిదేళ్ల నిరీక్షణ తర్వాత టీజీఎస్ఆర్టీసీలో గుర్తింపు సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది
- ఈనెల 21 నుంచే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుండగా అక్టోబర్ 9న ఎన్నికలు, అక్టోబర్ 17న ఫలితాలు విడుదల కానున్నాయి.

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో (టీజీఎస్ఆర్టీసీ) మరోసారి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలకు రంగం సిద్ధమైంది. కార్మికులు ఎనిమిదేళ్లుగా ఈ ఎన్నికల కోసం ఎదురుచూస్తుండగా ఎట్టకేలకు షెడ్యూల్ ఖరారైంది. ఈ మేరకు కార్మిక శాఖ జాయింట్ డైరెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఈ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 21 నుంచే ఎన్నికల ప్రక్రియ - మిగతా3లో



## జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర ముఠా గుట్టురట్టు

- లష్కరే తోయిబా ఉగ్రవాదులకు సహకరించిన ముగ్గురు నిందితులు అరెస్ట్
- లష్కరే తోయిబా ఉగ్రవాదులకు ఆశ్రయం, సహాయం అందించిన నిందితులు
- వారిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్న అధికారులు

## మాకు మరో 9.56 లక్షల ఇళ్లు కేటాయించండి

- కేంద్రమంత్రిని కోరిన సీఎం రేవంత్‌రెడ్డి
- కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిసిన సీఎం రేవంత్‌రెడ్డి
- సీఎం వెంట మంత్రులు పొంగులేటి, తుమ్మల, సీఎస్ సంజయ్ జాజు ఉన్నారు
- తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయించినందుకు సీఎం కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు
- తెలంగాణకు 2 లక్షల పీఎంఏవైజీ ఇళ్లు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రానికి మరో 9.56 లక్షల ఇళ్లు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో కేంద్రమంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కలిశారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల, సీఎస్ సంజయ్ జాజు ఉన్నారు. తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి శివరాజ్?సింగ్?కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్? యోజన పథకంలో భాగంగా రాష్ట్రానికి తొలి విడతలో 2 లక్షల ఇళ్లను కేటాయించిన సంగతి తెలిసిందే. తెలంగాణలోని 11.56 లక్షల పేద కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని సీఎం గతంలో కేంద్రానికి విజ్ఞప్తి చేయగా, 2 లక్షలు మంజూరు అయ్యాయి. మిగిలిన 9.56 లక్షల ఇళ్లు కేటాయించాలని శివరాజ్‌సింగ్‌ను సీఎం కోరారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంపై - మిగతా3లో

## 22ఏ భూముల సమస్యలకు చెక్!

- హైలెవల్ కమిటీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- 22ఏ భూములతో పాటు పలు భూ సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఈ మేరకు సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్‌కుమార్ నేతృత్వంలో హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది.
- జీవో నంబర్118 కింద అందిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ



## నందిగ్రామ్ ఉపఎన్నికల్లో 'దీదీ'కి షాక్

- బరిలో నుంచి తప్పుకున్న అభ్యర్థి
- కాంగ్రెస్‌కు మద్దతు
- బంగాల్ రాజకీయాల్లో ఊహించని పరిణామం
- నందిగ్రామ్ అసెంబ్లీ ఉపఎన్నిక బరిలో నుంచి తప్పుకున్న మమతా వర్గం అభ్యర్థి
- నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడానికి ఒక్క రోజు ముందు నామినేషన్ ఉపసంహరణ





## మోదీకి యూఏఈ అధ్యక్షుడు ఫోన్

- బర్త్‌డే విషెస్ చెప్పి పశ్చిమాసియా పరిణామాలపై చర్చ!
- ప్రధాని నరేంద్ర మోదీ 76వ పుట్టిన రోజు సందర్భంగా ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపిన యూఏఈ అధ్యక్షుడు
- పశ్చిమాసియా పరిణామాలు సహా ఇతర అంశాలపై ఇరువురు నేతల చర్చ



## ఓటు చోరీ.. అధికారం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ

- ఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- టీఎంసీ పార్టీ గుర్తును వాడొద్దని మమతా బెనర్జీ వర్గాన్ని ఆదేశించిన ఈసీ
- తీవ్రంగా ఖండించిన రాహుల్ గాంధీ
- "మొదట శివసేన, ఆ తర్వాత ఎన్‌సీపీ, ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్.



## దానం నాగేందర్‌కు హైకోర్టులో చుక్కెదురు

- ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు
- ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు
- ఈ విషయంలో స్పీకర్ నిర్ణయాన్ని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తప్పుపట్టింది
- అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు రద్దు చేసింది.

## తెలంగాణపై ఎల్‌నినో ప్రభావం

- సాగునీటి కంటే తాగునీటికి తొలి ప్రాధాన్యం
- తాగునీటికి తొలి ప్రాధాన్యమిస్తున్నామని ప్రభుత్వం స్పష్టీకరణ
- ఎల్‌నినోపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ
- రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని, వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఎల్‌నినోను సమర్థంగా ఎదుర్కొనేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.



హైదరాబాద్

రాష్ట్రంపై ఎల్‌నినో తీవ్రస్థాయిలో ప్రభావం చూపుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతోందని తెలిపారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా తాగునీటికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టంచేశారు. ఇలాంటి కీలక సమయంలో కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని అసెంబ్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ఎల్?నినోపై ప్రభుత్వం అసెంబ్లీలో సల్పకాలిక చర్చ చేపట్టింది. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి, దేశ వ్యవసాయ రంగానికి జీవనాధారమైన నైరుతి రుతుపవనాలపై ఎల్?నినో ప్రభావం ఉందని చెప్పారు. ఈ పరిస్థితుల దృష్ట్యా ఏ పంటలు వేస్తే బాగుంటుందో రైతులకు ముందుగానే తెలియజేశామన్నారు. వర్షాలు పడక శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో గతేడాది - మిగతా3లో



## పాక్ ఎప్పుడూ వంకర మాటలే మాట్లాడుతుంది

- ఇస్లామాబాద్ చేసిన ఆరోపణలను ఖండించిన భారత్
- పాక్ నౌక ప్రమాదకర రీతిలో దూసుకురావడం వల్లే ప్రమాదం జరిగిందన్న విదేశాంగ శాఖ
- 1991 ద్వైపాక్షిక ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘించిందని వ్యాఖ్య

మహాన్ న్యూస్

## కోటి ఎకరాలు 22ఏ లో ఉందని..

**కేటీఆర్, హరీష్ రావు దుష్ప్రచారం చేస్తున్నారు**





**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 18** బీఆర్ఎస్ హయాంలో ధరణి తెచ్చి, 22.93 లక్షల ఎకరాలు 22ఏ లో పెట్టారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ విస్తీర్ణాన్ని ఏడు లక్షల ఎకరాలకు తగ్గించాం ప్రస్తుతం 22ఏలో కేవలం 3.75 లక్షల ఎకరాలు మాత్రమే ఉంది ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో అక్రమంగా అసైన్డ్ భూములను బీఆర్ఎస్ వాళ్లు దోచుకున్నారు కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ దోచుకున్న భూముల వివరాలన్నీ బయటపెడతాం డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడిన టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం సంగారెడ్డి కేసీఆర్ ఆదేశాల మేరకు కేటీఆర్, హరీష్ రావు 22(ఏ) జాబితా విషయంలో దుష్ప్రచారం సాగిస్తున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ధరణి తీసుకొచ్చి, ఏకంగా 22.93 లక్షల ఎకరాలు 22(ఏ)లో పెట్టిన వాళ్లే.. ఇప్పుడు అవాకులు, చవాకులు పేలుతున్నారని విమర్శించారు. డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి తో కలిసి సంగారెడ్డిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిషేధిత జాబితాలో ఉన్న భూముల విస్తీర్ణాన్ని 7 లక్షల ఎకరాలకు తగ్గించామని ఆయన వివరించారు. ప్రస్తుతం 22 ఏ లో కేవలం 3.75 లక్షల ఎకరాల భూమి మాత్రమే ఉందన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. కేటీఆర్, హరీష్ రావు మాత్రం ప్రజలను గందరగోళానికి గురి చేసేలా కోటి ఎకరాలు 22(ఏ) లో ఉందని దుష్ప్రచారం సాగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో, ధరణిని అడ్డుపెట్టుకొని టిఆర్ఎస్ నేతలు అసైన్డ్ భూములను దోచుకున్నారని ఆయన వివరించారు. బీఆర్ఎస్ నేతలు దోచుకున్న భూముల వివరాలను బయట పెడతాం తొమ్మిదిన్నరేళ్ల పాలనలో అడ్డగోలుగా పట్టాలు సృష్టించి, బీఆర్ఎస్ నేతలు దోచుకున్న భూముల వివరాలన్నింటినీ బయట పెడతామని ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం వెల్లడించారు. కేసీఆర్ ఆర్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయమే జరిగిందన్నారు. బిల్లులు రాక ఎంతోమంది సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. లక్ష కోట్లు ఖర్చు చేసి కాలేశ్వరం కట్టిన బిఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు. అప్పుల భారం ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రజా పాలనలో హామీలన్నింటిని నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుక్షణం తపిస్తున్నారని అన్నారు. దళితులను అవమానించిన బీఆర్ఎస్ నేతలు ఫామ్ హౌస్ ముందు డప్పు కొట్టిన దళితులను అవమానించేలా, ఆ రోడ్లను పసుపు నీళ్లతో శుద్ధి చేశారని ఆయన అన్నారు. స్పీకర్ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రజా పాలనలో అన్ని వర్గాలకు న్యాయం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ 30 నెలల్లో ఇచ్చిన, ఇవ్వని హామీలను నెరవేరుస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో కొత్త పాలసీలు తెచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తున్నారని వివరించారు. బీఆర్ఎస్ పార్టీతో లోపాయికారి ఒప్పందం చేసుకొని, ఎంపీగా గెలిచిన రఘునందన్ రావు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే అని మాట్లాడడం విడ్డూరంగా ఉందని విలేకరులు అడిగిన ప్రశ్నకు సత్యం శ్రీరంగం సమాధానం ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీతో బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకోవడం వల్లనే ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి తోపాజి అనంత కిషన్, కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ చేర్యాల ఆంజనేయులు, సీడీసీ చైర్మన్ గడీల రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు రఘు గౌడ్, మునిపల్లి సత్యనారాయణ, కూన సంతోష్, పట్టణ అధ్యక్షులు కిరణ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో కలకలం




ప్రమాదకరమైన స్థితిలో ఒరిగిన నాలుగంతస్తుల భవనం....గచ్చిబౌలి డివిజన్ గోపనపల్లి ఎన్టీఆర్ నగర్‌లో కేవలం 30 నుంచి 40 గజాల స్థలంలో నిర్మించిన నాలుగంతస్తుల భవనం....ప్రమాదకరంగా ఒకవైపునకు ఒరిగిన నలుగంతస్థుల భవనం....నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన ఈ నిర్మాణం ఏ క్షణంలో కూలుతుందోనని స్థానికులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.... ?విషయం తెలుసుకున్న సిఎంసీ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని భవనాన్ని పరిశీలించనున్నారు.... ప్రమాదం జరగకముందే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు....

## నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ఆశీర్వాద దీపం

**మహాన్ న్యూస్, సిద్దిపేట,సెప్టెంబర్ 18:**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సిద్దిపేట పట్టణంలోని టీచర్స్ కాలనీలోని వీఎల్ఆర్ ఫార్చ్యూన్ కమ్యూనిటీలో ఆశీర్వాద దీపం కార్యక్రమాన్ని నిర్వహించారు. కమ్యూనిటీ సభ్యులు 108 దీపాలను వెలిగించి మోదీ ఆయురారోగ్యాలతో, శక్తిసామర్థ్యాలతో దేశానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వీఎల్ఆర్ కమ్యూనిటీ అధ్యక్షుడు చిట్టి సుధాకర్‌రెడ్డి, ప్రతినిధులు పల్లె వంశీకృష్ణగౌడ్, శాస్త్రుల కిరణ్మయి, చిట్టి సువర్ణాదేవి మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ సుమారు 25 ఏళ్లుగా ప్రజా జీవితంలో కొనసాగుతూ దేశ సేవకు అంకితమయ్యారని పేర్కొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన చేపట్టిన పలు కార్యక్రమాలు, నిర్ణయాలు దేశాభివృద్ధికి దోహదపడ్డాయని అన్నారు. స్వచ్ఛభారత్, డిజిటల్ లావాదేవీలు, అంతరిక్షం, అణుశక్తి తదితర రంగాల్లో భారత్ పురోగతి సాధించిందని వారు పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామమందిర నిర్మాణం వంటి కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. 2047 నాటికి భారత్‌ను మరింత ఆకాంక్షించారు.మోదీ జన్మదినం సందర్భంగా 108 దీపాలను ఆశీర్వాద దీపాలుగా వెలిగించి, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి దేశానికి సేవలు కొనసాగించాలని కోరుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. దయాకర్, విజయ్‌కుమార్, కృష్ణారావు, ఉమేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలి





**: నీలం మధు ముదిరాజ్.. సెప్టెంబర్ 18 ఎం నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767.** హైదరాబాద్ బడా గణేశుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహణ.. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నీలం.. ఘనస్వాగతం పలికిన ఉత్సవ కమిటీ సభ్యులు.. ఖైరతాబాద్‌లో కొలువుదీరిన బడా గణేష్‌ను మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు. దర్శనం అనంతరం ఆలయ నిర్వాహకులు నీలం మధుకు తీర్థప్రసాదాలు అందించి వేద ఆశీర్వచనాలతో సత్కరించారు. ఖైరతాబాద్ బడా గణేష్ ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులను ఆకర్షించే మహా గణపతిగా దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందని, ఈ పవిత్ర క్షేత్రాన్ని ప్రతిసారి లాగే ఈ సారి కూడా దర్శించుకోవడం ఆనందంగా ఉందని నీలం మధు తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఐక్యత, సేవా భావానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొంటూ, ప్రతి ఇంటా విఘ్నేశ్వరుని కృపతో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ రాజ్ కుమార్, ఫౌండర్ వీణ మాధురి, రాజశేఖర్, మొగోల్, రాజు, బాబుల్, సందీప్, రాకేష్, అభిషేక్, ఉత్సవ కమిటీ సభ్యులు, ఎన్ ఎం ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక పూజలు





**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 18** వినాయక నవరాత్రుల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని కృష్ణ చైతన్య యూత్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ రామ నాయుడు సార్ బీఆర్ఎస్ నాయకులు, 30వ వార్డు నాయకులు గొల్ల ఆంజనేయులు, బీఆర్ఎస్వీ నాయకులు అఖిల్, కాలనీ పెద్దలు, యువత, భక్తులు పాల్గొన్నారు. అనంతరం గొల్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదానంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ లో,భారతి నగర్ డివిజన్ బాంబే





కాలనీ లో,పటాన్చెరు నియోజకవర్గం పాటి గ్రామంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు చేసి,అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రామచంద్రాపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు.

## హమారా ప్రసాద్ రాసిన పుస్తకాలను సీజ్ చేయండి:

**తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు, సెప్టెంబర్ 18. ఎం నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767.**


Telangana High Court directs action over proposed Ambedkar book release

The Telangana High Court directed authorities to take action according to law over the proposed release of Kalpitha Nayakudu – The Fabricated Leader – Volume 1 on B R Ambedkar. The Government informed the Court that author Hamara Prasad was arrested and copies seized.

Download Interactive Maps

BY TELANGANA TODAY PUBLISHED DATE - 17 SEPTEMBER 2026, 11:59 PM


హైదరాబాద్: భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అభూత కల్పనలతో, అసత్య ప్రచారాలు చేస్తూ రాసిన పుస్తకాన్ని తక్షణమే నిషేధించాలని తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. హమారా ప్రసాద్ (అలియాస్ ఎన్. ప్రసాద్) రాసిన ఈ వివాదాస్పద పుస్తకం విడుదలను అడ్డుకోవడంతో పాటు, ఇప్పటికే ప్రింట్ అయిన కాపీలన్నింటినీ వెంటనే సీజ్ చేయాలని న్యాయస్థానం పోలీసులను, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆదేశించింది. అయితే ప్రసాద్ ను కొద్దిసేపటి క్రితమే అరెస్ట్ చేశామని, మరికాసేపట్లో కోర్టులో ప్రవేశపెడతామని ప్రభుత్వ లాయర్ కోర్టుకు తెలిపారు. కేసు వివరాలు ఒ కోర్టు తీర్పు: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గౌరవానికి భంగం కలిగించేలా, సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా హమారా ప్రసాద్ ఒక పుస్తకాన్ని రచించి, దాన్ని మార్కెట్లోకి విడుదల చేసేందుకు ప్రయత్నించారు. దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఓ జర్నలిస్ట్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ధర్మాసనం ఈ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పుస్తకంపై పూర్తి నిషేధం: వివాదాస్పద పుస్తకాన్ని మార్కెట్లోకి గానీ, సోషల్ మీడియా లేదా డిజిటల్ వేదికల ద్వారా గానీ విడుదల చేయడానికి వీల్లేదని కోర్టు స్పష్టం చేసింది. ప్రింట్ అయిన పుస్తకాల సీజ్: ప్రెస్, పబ్లిషర్స్ లేదా రచయిత వద్ద ఉన్న ముద్రిత ప్రతులన్నింటినీ స్వాధీనం (సీజ్) చేసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించింది. శాంతిభద్రతల పరిరక్షణ: రాజ్యాంగ నిర్మాతను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం, చరిత్రను వక్రీకరించడం సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తుందని, ఇలాంటి చర్యలను సహించేది లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ తీర్పుపై దళిత, బహుజన సంఘాలు మరియు ప్రజాస్వామ్యవాదులు హర్షం వ్యక్తం చేశారు. మహనీయుల చరిత్రను వక్రీకరిస్తూ సమాజంలో ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నం చేసిన రచయితపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## కొల్లూరి జగ్గయ్య గారికి నివాళి అర్పించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



నందిగామ మండలం లింగాలపాడు గ్రామం లో పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి జగ్గయ్య గారి భౌతికకాయనికి నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకుల తో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు...

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం మండలం అనుమల్లంక గ్రామం లో తమ బంధువులైన మొండితోక రాజు గారి కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమం లో నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు వారి బంధుమిత్రులతో కలసి పాల్గోని నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు....

## వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్





**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 18** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని వివిధ వినాయక మండపాలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా సంగారెడ్డి పట్టణంలోని 7వ వార్డు కల్వకుంట రోడ్డులో ఛత్రపతి యూత్ ఆధ్వర్యంలో నరేష్ రావు నిర్వహించిన వినాయక మండపాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం 9వ వార్డు గొల్లగూడెంలోని ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో లాడే బాలు నిర్వహిస్తున్న వినాయక మండపాన్ని ఎమ్మెల్యే సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. తదుపరి సండే మార్కెట్‌లో రుద్ర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సందర్శించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవాల నిర్వహణపై నిర్వాహకులను అభినందించారు. అనంతరం రుద్ర యూత్ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, వినాయక చవితి పూజ కార్యక్రమాలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. యువత ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలను ఐక్యత, సోదరభావంతో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి , మాజీ ఎంపీటీసీ లాడే మల్లేశం, మాజీ కౌన్సిలర్ కసిని శ్రీకాంత్, సదాశివపేట పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, మండల అధ్యక్షుడు చక్రపాణి, యువత నాయకులు శ్రవణ్ రెడ్డి, మల్లేశం, వెంకటేష్ తదితరులు, కాలనీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.


## జై భవానీ యూత్ గణేష్ మండపం వద్ద అన్నదానం



**మహా న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 18** సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి జై భవానీ యూత్ గణేష్ మండపం వద్ద 12వ వార్డు కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ నిర్వాహకులు చింత సాయినాథ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, భక్తులకు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దశరథ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, లాడే బాలు, కిష్టారెడ్డి, జానీ తదితరులు పాల్గొన్నారు. భక్తులు, స్థానిక యువత, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మహాన్ న్యూస్

## సిజి కృష్ణదాస్ నాయర్ గారి జన్మదినం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్



ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న సి జి కృష్ణదాస్ లాయర్ గారి కి అభినందనలు శుభాకాంక్షలు మరి శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం సి జి కృష్ణదాస్ నాయక్ గారి పూర్తి పేరు చంద్రథిల్ గౌరీ కృష్ణ దాస్ నాయక్ ఏరోనాటికల్ మెటలర్జీ సంఘంలో చేసిన కృషికి ప్రసిద్ధి చెందిన ఒక భారతీయ టెక్నోక్రాతి ఉపాధ్యాయుడు లోహ శాస్త్ర శాస్త్రవేత్త శాస్త్ర సాంకేతిక సంఘాలకు ఆయన చేసిన సేవలుగాను 2001లో భారత ప్రభుత్వం డాక్టర్ నాయక్ కు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రధానం చేసింది కృష్ణ దాస్ నాయర్ జననము 17 సెప్టెంబర్ 1941 రోజున జన్మించిన ప్రస్తుతం వయసు 80 సంవత్సరములు జన్మస్థలము కేరళ భారతదేశ వృత్తి లోహ శాస్త్రవేత్త సాంకేతిక నిపుణులు పురస్కారాలు పద్మశ్రీ స్కోప్ అవార్డు వాసవి పరిశోధనా అవార్డు బిర్లా బంగారు పతకం జాతీయ ఏరునాటికల్ ప్రైస్ డాక్టర్ అంబేద్కర్ భారత్ శ్రీ అవార్డు రాష్ట్రీయ రత్న అవార్డు జాతీయ మెటలర్జీ అవార్డు ఓం ప్రకాష్ భాష్యం అవార్డు ఐఐఎం ప్లాటినం అవార్డు స్వదేశీ సైన్స్ పురస్కారం ఎంటర్ప్రైస్ ఎక్సెన్స్ అవార్డు గోల్డ్ క్రాష్ అవార్డు ఎఫ్ ఐ ఈ ఫౌండేషన్ అవార్డు తొలి సంవత్సరం సిజి కృష్ణదాస్ నాయర్ కేరళలోని ఎర్నాకులం జిల్లాలోని పుట్టి పూజ గ్రామంలో కృష్ణన్ నంబూతిరి చంద్ర అఖిల్ గౌరీ అమ్మ దంపతులకు సెప్టెంబర్ 17న కృష్ణదాస్ నాయర్ తన చంద్రథిల్ అనే ఇంటి పేరుతో మాతృ వంశక్రమం ద్వారా పొందాడు ఈ భారతీయ పేరులో చంద్ర చిల్ గౌరీ అనేది తల్లి పేరు ఆ వ్యక్తిని కృష్ణదాస్ నాయక్ అనే హెచ్చరిక పేరుతో పిలవాలి సర్వాధికార్య క్రమ కుంజి కుట్టి పెళ్లయి అతని తల్లిదరపు పూర్వీకులు ఆయన తన ప్రాథమిక విద్యను కేరళలో అభ్యసించినాడు ఐఐటి మద్రాసులో ఉన్నత విద్యను కొనసాగించి 1946లో మెటల్ లాజికల్ ఇంజనీరింగ్ లో పట్టబదులు అయ్యాడు అతను 1966లో మెకానికల్ ఇంజనీరింగ్ లో మాస్టర్స్ డిగ్రీని 1968 లో కెనడాలోని సత్కార్ట్ వన్ విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ పొందాడు తన వృత్తి జీవితాన్ని సూరత్ కల్లోని రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీలో ప్రస్తుత కె.ఎన్.ఐ.టి అసిస్టెంట్ ప్రొఫెసర్గా ప్రారంభించినాడు తరువాత అతను 1971లో బోధన వృత్తిని విడిచిపెట్టి హిందుస్తాన్ ఏర్పాటు డిజైన్ అభివృద్ధి విభాగంలో చేరినప్పుడు యూకే లోని విశ్వవిద్యాలయంలో విసిటింగ్ ఫ్యాకల్టీస్ గా పని చేసినాడు క్రమంగా ఆయన ఉన్నత స్థానాలకు ఎదిగి హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఎండి అండ్ చైర్మన్ అయినా మొట్టమొదటి ప్రొఫెషనల్ ఇంజనీరింగ్ అయ్యాడు బలమైన ఆర్ అండ్ డి వైవిధ్యేకరణ ఎగుమతి పరిశ్రమ విద్యా సంస్థల పరస్పరం చర్య నైతికత జట్టు కృషిపై ఆధారపడిన పని సంస్కృతితో కూడిన దీర్ఘకాలిక వ్యూహాత్మక ప్రణాళిక ద్వారా హెచ్ఏఎల్ లో లాయర్ చేసిన ప్రయత్నాలు ఆ సమస్తను ప్రపంచవ్యాప్తంగా పోటీ పడగల ఏరోస్పేస్ పరిశ్రమగా మార్చాయని చెబుతారు రూపొందించిన అడ్వాన్స్డ్ లైట్ హెలికాప్టర్ కొత్త జెట్ ట్రైనర్ లైట్ ఆర్మ్ హెలికాప్టర్ కల్పన అభివృద్ధికి దారి తీసిన కృషి ఘనత కూడా నాయర్కే దక్కుతుంది అధిక ఎత్తులో ఎగిరే హెలికాప్టర్ బహుళ ప్రయోజన ప్రమాణ విమానం అనేక దునాదన ప్యూరోస్పేస్ పరికరాల రూపకల్పన వెనుక ఆయన ప్రభావం ఉందని భావిస్తారు 1991లో అతను చిన్నమధ్య సలహా సంస్థలకు శిక్షణ ఇవ్వడానికి మద్దతు ఇవ్వడానికి సొసైటీ ఆఫ్ ఇండియన్ హీరో స్పేస్ టెక్నాలజీ అండ్ ఇండస్ట్రీస్ ఎస్ ఐ ఏ టి ని స్థాపించాడు తద్వారా వారు ఏ రోజు పేజ్ భాగాలను స్వదేశీ గంగా అభివృద్ధి చేయగలిగారు నుండి పదవి విరమణ చేసిన తర్వాత ఎంఎంటీఎస్ విశ్వవిద్యాలానికి వైస్ ఛాన్సర్గా నియమితులు అయ్యాడు ఆయన ఐఐటి చెన్నైలో రెండు పర్యాయాలు ఏఐ సిటిఈఎన్ఈఐ విశిష్ట విసిటింగ్ ప్రొఫెసర్ గా పని చేసినారు 2008లో కేరళ ప్రభుత్వం ఆదాయాన్ని కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయ లిమిటెడ్ కు మేనేజింగ్ డైరెక్టర్ గా నాయకత్వం వహించమని ఆహ్వానించింది ఆయన 2011 వరకు సి ఐ ఏ ఎల్ లో పనిచేశాడు సి జి కే నాయక్ జాతి అంతర్జాతీయ స్థాయిలోని వివిధ సమావేశాలలో 193 శాస్త్రీయ పత్రాలను సమర్పించి ప్రచురించినాడు అతను ఇరవై పుస్తకాలు రచించినాడు 2011లో సిఐ ఏఎల్ఓ తన పదవీకాలం ముగిసినప్పటి నుండి ఆయన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖాళీ కట్ ఎన్ ఐ టి సి చైర్మన్ గా ఉన్నారు. గ్లోబల్ విట్రా హెలికాప్టర్ స్వతంత్ర డైరెక్టర్ గా కూడా ఉన్నాడు ఈరోజు సి జి కృష్ణదాస్ నాయర్ గారి జన్మదినం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోరు మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు మరియు బీసీఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డుహిత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి అభిమాని మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు పిసి ఉద్యమ నాయకుడు అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి


## డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం....

ఆర్వీఎం ఆస్పత్రిలో ఘనంగా నిర్వహణ.. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన వైద్య విద్యార్థులు, ఉద్యోగులు, అభిమానులు....



**మహాన్ న్యూస్,సిద్దిపేట ప్రతినిధి, సెప్టెంబర్ 18 :** పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం సేవలందిస్తూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పేరొందిన చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యుడు, ఆర్వీఎం హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం ఆర్వీఎం హాస్పిటల్లో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఈ శిబిరంలో వైద్య విద్యార్థులు, పారామెడికల్ సిబ్బంది, ఆస్పత్రి ఉద్యోగులు, డాక్టర్ రంజిత్ రెడ్డి అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాన శిబిరంతో పాటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్లు, పండ్లను పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలువురు హాజరై రక్తదానం చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదానం, రోగులకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వీఎం హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డీన్ ఓ. శ్రావణ్ కుమార్, డైరెక్టర్లు పి. రాజేందర్, డాక్టర్ గోపీకృష్ణ, రవీందర్ గౌడ్, సీఈఓ దేవరకొండ శ్రీనివాస్, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ దాస్ గారి వర్తంతి సందర్భంగా ఘన నివాళు లర్పిస్తూ సిద్ధాంతర్ఘటిస్తూ కర్నాటి మనోహర్



భగవాన్ దాస్ గారి జననము 12 జనవరి 1869 రోజున మరణము 18 సెప్టెంబర్ 1958 ఒక భారతీయ డియో సాపిస్టు మరియు ప్రజా ప్రముఖుడు ఆయన కొంతకాలం బ్రిటిష్ ఇండియా కేంద్ర శాసనసభలో పనిచేశారు ఆయన హిందుస్థానీ కల్చర్ సొసైటీతో పొత్తు పెట్టుకుని నిరసన రూపంగా జరిగే అల్లర్లను వ్యతిరేకించడంలో చురుకుగా పాల్గొన్నారు బ్రిటిష్ పాలన నుండి జాతీయ స్వాతంత్రం కోసం వాదించిన వ్యక్తిగా ఆయన తరచుగా వలస ప్రభుత్వం నుండి ప్రతీకార చర్యల ప్రమాదాన్ని ఎదుర్కొన్నారు ఆయనకు 1955లో భారతరత్న పురస్కారం లభించింది పుట్టింది 12 జనవరి 1869 బనారస్ బనారస్ రాష్ట్రం ప్రస్తుతం వారణాసి ఉత్తరప్రదేశ్ భారతదేశం మరణము 18 సెప్టెంబర్ 1958 వయస్సు 89 సంవత్సరంలో పిల్లలు శ్రీ గంధం అవార్డులు భారతరత్న 1955 జీవితం భారత దేశంలోని వారణాసిలో అగర్వాల్ కుటుంబంలో జన్మించినాడు అతను కలెక్షన్స్ బ్యూరోలో డిప్యూటీగా చేరడానికి పాఠశాల విద్యను పూర్తి చేశాడు ఆ తర్వాత తన విద్యాభ్యాసాన్ని కొనసాగించడానికి ఆ ఉద్యోగాన్ని విడిచిపెట్టారు అన్ని బీసెంట్ ప్రసంగంతో ప్రేరణ పొందిన దాస్ 1894లో టిఎస్ఆర్ సొసైటీలో చేరాడు 1895 లో సొసైటీ చీలిపోయిన తర్వాత అతను టిఎస్ఆర్టికల్ సొసైటీ అడయార్ పక్షాన నిలిచారు ఆ సొసైటీలో అతను జిడ్డు కృష్ణమూర్తికి మరియు అతని ఆర్డర్ ఆఫ్ ద స్టార్ ఇన్ ది ఈస్ట్ సంస్థకు వ్యతిరే కిగా ఉండేవాడు సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో దాస్ భారత జాతీయ కాంగ్రెస్లో చేరారు మరియు 1955లో భారతరత్న పురస్కారంతో సత్కరించబడ్డాడు ఆయన బేషంతో ఒక వృత్తిపరమైన సహకారాన్ని ఏర్పరచుకున్నారు దాని ఫలితంగా సెంట్రల్ హిందూస్తాన్ కాలేజ్ స్థాపించబడింది అది తర్వాత సెంట్రల్ హిందూ స్కూల్ గా మారింది దాస్ ఆ తర్వాత కాశి విద్యాపీఠాన్ని స్థాపించినాడు అది ఒక జాతీయ విశ్వవిద్యాలయం అక్కడ ఆయన ప్రధానోపాధ్యాయులుగా పని చేసినాడు దాస్ సంస్కృతిక పండితుడు దాని నుండి ఆయన హిందీ భాష సంపదకు తన రచనలను జోడించినాడు ఆయన సుమారు 30 పుస్తకాలు రాశాడు వాటిలో చాలావరకు సంస్కృతం మరియు భాషలలో ఉన్నాయి న్యూఢిల్లీలో భారత సుప్రీంకోర్టు ఉందా ఒక ప్రముఖ రహదారికి ఆయన పేరు పెట్టారు మరియు వారణాసి లోని శీఘ్ర ప్రాంతంలో డాక్టర్ భగవాన్ దాస్ నగర్ అనే కాలనీకి కూడా ఆయన పేరు పెట్టారు బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో లా హాస్టల్ కు ఆయన పేరు పెట్టారు డాక్టర్ భగవాన్దాస్ హాస్టల్ న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్ సమీపంలో డాక్టర్ భగవాన్దాస్ పేరు మీద ఉన్న రోడ్డుపై ఇండియాల ఇనిస్ట్యూట్ మరియు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యాలయం ఉన్నాయి గార్గాయునుడి ప్రవణ వాదం సంస్కృతంలో ప్రవణ ఓం ఉచ్ఛరణ సొసైటీ 1910 నుండి 1913 వరకు సంవత్సరాల మధ్య మూడు సంపుటాలుగా ప్రచురించింది దీనికి అన్ని బీసెంట్ వాఖ్యానం అందింది ఈ గ్రంథం గారినుడి అనే ఒక ఋషి రచించిన అంత గా తెలియని ఒక ప్రాచీన గ్రంథం యొక్క సంగ్రహ అనువాదం అని దాస్ ఆరోపిస్తున్నాడు ఈ గ్రంథాన్ని తన కియోస్ ఆఫీస్ మిత్రులైన పండిత్ ధనరాజ్ మిశ్రా జ్ఞాపకం నుండి తనకు చెప్పి రాయించినాడని దాస్ పేర్కొన్నారు ఆ మిత్రుడు రెండు కళ్ళు అంధుడై ఈ పుస్తకం ప్రచురణకు ముందే మరణించినాడు ఈ పుస్తకానికి మామూలు యామన్ రచించిన అసలైన రవణ వేదంతో ఎలాంటి సంబంధం లేదు. ఈరోజు భగవాన్ దాస్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ పిశాచితి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీ అయ్యప్ప స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవకై మీ కర్నాటి అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి

## హిందూ ఖడ్గం (తల్వార్) యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్నదానం.



**మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక.తేది:** 18-9-2026.కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు.నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని ధార్ కుబీర్ గ్రామంలోని ఖడ్గం ( తల్వార్) యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఐదవ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా గణనాథుడికి మహిళలు భక్తి శ్రద్ధలతో మంగళ హారతులతో పాటలు పాడుతూ నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేసి బాగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం యూత్ సభ్యులు అందరూ పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిన్నా పెద్దా తేడా లేకుండా వృద్ధులు, మహిళలు, పిల్లలు, యువకులు, గ్రామ ప్రజలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

## శ్రీ కొలను హనుమంత రెడ్డి మాతృమూర్తి కొలను సులోచనమ్మకు దశ దినకర్మ నివాళులు అర్పించిన మాజీ టీపీసీసీ కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి.



**మహా న్ న్యూస్ సెప్టెంబర్ 18 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కొలను సులోచనమ్మ పరమ వధించిన కార్యక్రమంలో బౌరం పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరకుల విజయ్ గౌడ్ దూలపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివకుమార్ గౌడ్ ప్రగతినగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ వెంకటేశ్వర రెడ్డి జయగిరిగుట్ట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హైమావతి రెడ్డి పద్మా నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం రాజేందర్ రెడ్డి సుభాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి గణేష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇరుగు రాధాకృష్ణ మహిళా కాంగ్రెస్ నాయకురాలు కడియాల ఇంద్ర, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి చంటి రెడ్డి పొన్నారెడ్డి, భగత్ సింగ్ నగర్ లక్ష్మారెడ్డి సీనియర్ నాయకులు తమ్ముని శ్రవణ్ కుమార్ రషీద్ భాయ్ నరేందర్ రెడ్డి సాల్మన్ రాజు దాసరి వంశీ బత్తుల చిరంజీవి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ హిదాయతుల్లా గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్



మహమ్మద్ హుదాయతుల్లా గారి జననము 17 డిసెంబర్ 190 రోజున మరణము 18 సెప్టెంబర్ 1992 రోజున న్యాయవాది భారత ప్రధాన న్యాయమూర్తి తాత్కాలిక రాష్ట్రపతిగా 35 రోజులపాటు పనిచేశాడు, 20,7,1969, నుండి, 24,8,1969, వరకు తన రాష్ట్రపతి పదవిని పూర్తి చేసి వివిగిరి చే రాష్ట్రపతిగా ప్రమాణం శ్రీకారం చేయించినాడు అనంతరం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవి విరమణ చేసి 92 సంవత్సరంలో మరణించినారు ఆరవ ఉపరాష్ట్రపతి పదవి కాలం 31 ఆగస్టు 1979 నుండి 36 1984 వరకు వ్యక్తిగత వివరాలు జననము 17 డిసెంబర్ 1905 లక్నో యునైటెడ్ ప్రైవెన్సీస్ ఆఫ్ ఆగ్రా అండ్ ఆటో బ్రిటిష్ ఇండియా ఉత్తర ప్రదేశ్ భారతదేశం మరణము 18 సెప్టెంబర్ 1992 వయసు 86 సంవత్సరంలో మరణ స్థలము బాంబే మహారాష్ట్ర ఇండియా ప్రస్తుతం ముంబై రాజకీయ పార్టీ ఇండిపెండెంట్ జీవిత భాగస్వామి పుష్పాప్య కళాశాల నాగపూర్ యూనివర్సిటీ ట్రినిటీ కాలేజ్ కేంబ్రిడ్జ్ లింకు హిల్స్ ఇన్ వృత్తి న్యాయవాది మరియు రాజకీయ నాయకుడు అనేక జాతీయ అంతర్జాతీయ పురస్కారాలను అందుకున్న ఇదాయత్తుల న్యాయ శాస్త్రము విదేశాంగ వ్యవహారాల మంత్రి అనేక ప్రాచుర్యమైన రచనలు కూడా చేశాడు విధాయత్తుల 1979 ఆగస్టు 31 నుండి 1984 ఆగస్టు 30 వరకు భారతదేశ ఉప ఉపరాష్ట్రపతి రాజ్యసభ అధ్యక్షునిగా కూడా పనిచేశాడు జీవితం హిదాయతుల్లా వన్ నైన్ జీరో ఫైవ్ డిసెంబర్ 17న బేతుల్ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సంపన్న విద్యావంతుల కుటుంబంలో జన్మించినాడు తండ్రి పేరు ఖాన్ బహదూర్ హాఫీజ్ మహమ్మద్ వినాయకుల విఠౌట్ పేరొందిన ఉర్దూ కవి ప్రభుత్వ అధికారి రాజకీయ నాయకుడు హితాయతుల్లా నాగపూర్ లోని మోరిష్ కళాశాల నుండి ఆంగ్లం చరిత్ర పరిషియన్ భాషల్లో బిఏ పట్టా పొందాడు తండ్రి కోరిక మేరకు 1927 నుండి 1930 వరకు కేం బ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలోని ట్రినిటీ కళాశాల నుంచి ఆంగ్లం ఆంగ్ల సాహిత్యం నాయశాస్త్రం లో బిఏఎన్ఏ చేశాడు కేంద్రం బంగారు పతకం విజేత అయిన ఆయన 1930లో తన 25 ఏటా లింకన్ ఇన్ లోని బార్ కు పిలిపించారు మహమ్మద్ ఇదాయతుల్లా సుప్రీంకోర్టు 11వ ప్రధాన న్యాయమూర్తి భారతదేశం న్యాయ చరిత్రలో అన్ని పదవులు నిర్వహించి భారత దేశంలో భారత ప్రధాన న్యాయమూర్తిగా భారత ఉపరాష్ట్రపతిగా భారత తాత్కాలిక రాష్ట్రపతిగా పదవులు నిర్వహించిన ఏకైక భారతీయ పౌరుడిగా ప్రత్యేకమైన ఘనతలు విద్యార్థుల కలిగి ఉన్నాడు పదవులు విధాయతుల్లా భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత అతను 19:30 జూలై నుండి 19 వరకు నాగపూర్ లోని సెంట్రల్ ప్రాన్సిస్ అండ్ బెనారస్ హైకోర్టు న్యాయవాదిగా నమోదు చేసుకున్నాడు 1943 ఆగస్టు 2 నా సెంట్రల్ ప్రొవెన్సిస్ అండ్ బేరార్ అడ్వకేట్ జనరల్ గా నియమితుడు అయినాడు ఈ పదవిలో 1946 జూన్ 24న హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితుల అయ్యే వరకు కొనసాగినాడు 1946 సెప్టెంబర్ 13వ తేదీన అదే హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా 1954 డిసెంబర్ 3న మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యాడు 1958 డిసెంబర్ 1వ తేదీన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొంది 1965 ఫిబ్రవరి 25న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు 1970 డిసెంబర్ 17 నుండి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవి విరమణ చేశాడు విధాయతుల్లా చిన్న వయసులోనే హైకోర్టుకు అడ్వకేట్ జనరల్గా ప్రధాన న్యాయమూర్తిగా భారత సుప్రీంకోర్టుకు చిన్నవయసులో న్యాయమూర్తిగా పనిచేయడం జరిగింది జస్టిస్ ఇదాయతుల్లా 1969 జూలై 20వ తేదీన భారత తాత్కాలిక రాష్ట్రపతిగా భారత ప్రధాన న్యాయమూర్తిగా పదవి విరమణ చేసిన తరువాత వివిధ రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయంతో భారత ఉపరాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నుండి 1984 వరకు ఉన్నాడు ఉపరాష్ట్రపతిగా రాజ్యసభ అధ్యక్షుడిగా హోదాలో సభా కార్యక్రమలను హుందాగా ఎంతో చాకచక్యంతో వివేకంతో నిర్వహించినాడు ఉపరాష్ట్రపతిగా ఉన్న సమయంలో 1982లో తాత్కాలిక రాష్ట్రపతిగా పనిచేశాడు ఈరోజు వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పించే శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తండా బాలు గారిచే శ్రమశక్తి అవార్ గ్రహిత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## దుబ్బాకలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు



**మహాన్ న్యూస్,దుబ్బాక:సెప్టెంబర్ 18:** కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కత్తి కార్తిక గౌడ్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పన్నపల్లి, హాసన్మీరాపూర్ గ్రామాలకు చెందిన భజన సంగం సభ్యులు భక్తి గీతాలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో ప్రాంగణం అంత భక్తి వాతావరణంతో సందడిగా మారింది. ఉత్సవాల్లో భాగంగా భక్తుల కోసం ప్రతిరోజూ నిర్వహిస్తున్న నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అక్క గారు స్వయంగా అన్నప్రసాదాలను భక్తులకు వితరణ చేశారు. సాయంత్రం చిన్నారుల కోసం ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. నవరాత్రి ఉత్సవాలకు రోజురోజుకూ భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతూ తీర్థప్రసాదాలు స్వీకరిస్తుండటం సంతోషంగా ఉందని తెలియజేశారు.

మహాన్ న్యూస్

## నీట్ సంస్కరణలపై నెలాఖరుకల్లా తొలి మధ్యంతర నివేదిక

నీట్ పరీక్షల్లో నిర్మాణాత్మక సంస్కరణలపై సలహాలు ఇచ్చేందుకు నందన్ నిలేకని నేతృత్వంలో ఏర్పాటైన అత్యున్నత స్థాయి కమిటీ ఈ నెలాఖరుకల్లా తొలి మధ్యంతర నివేదికను సమర్పించే అవకాశం ఉంది. ఈ మేరకు కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. జస్టిస్‌ప్రూా నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేలతో కూడిన ధర్మాసనానికి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ విషయాన్ని వెల్లడించారు. ఇస్రో మాజీ చైర్మన్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలోని గత కమిటీ సభ్యులతోనూ నిలేకని ప్యానెల్ విస్తృతంగా చర్చలు జరిపిందని తెలిపారు. దీనిపై స్పందించిన ధర్మాసనం, ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై అఫిడవిట్ దాఖలు చేయాలని ఐఖ్రూ జాయింట్ సెక్రటరీని ఆదేశించింది. ఈ మేరకు రెండు వారాల్లోగా పురోగతిని తెలియజేస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని స్పష్టం చేసింది.

నీట్ పరీక్ష నిర్వహణ కోసం శాశ్వత సిబ్బందితో కూడిన పటిష్టమైన, శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయడమే అత్యంత కీలకమని కోర్టు స్పష్టం చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చీూ కొత్తగా అప్‌గ్రేడ్ చేసిన కేంద్రాన్ని తాము స్వయంగా సందర్శించి వ్యవస్థను పరిశీలిస్తామని న్యాయమూర్తులు పేర్కొన్నారు. "వ్యవస్థ సరిగ్గా పనిచేస్తుందో లేదో, సిబ్బంది ఎలా ఉన్నారో చూడటానికి మేమే ఒక రోజు అక్కడికి వస్తాము. మొత్తం వ్యవస్థకు శాశ్వతత్వం ఉండటమే కీలకం అని మీరు తెలుసుకోవాలి. ఒక శాశ్వత స్థలం, శాశ్వత ఏర్పాట్లు ఉండాలి. కనీసం సగం మంది సిబ్బంది అయినా అక్కడ ఉండాలి. అందరూ డిప్యూటేషన్‌పై వచ్చినవారు కాకూడదు. శాశ్వత సిబ్బంది ఉండాలి. అప్పుడే ఒక శాశ్వత నిర్మాణం ఏర్పడుతుంది. జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టీఏ) కొత్తగా ఆధునీకరించిన కేంద్రాన్ని సందర్శించి, అక్కడి వ్యవస్థను పరిశీలించాలని తాము భావిస్తున్నాం." అని ధర్మాసనం చెప్పింది. ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా) తరపున న్యాయవాది తన్వి దుబే దాఖలు చేసిన పిటిషన్‌తో సహా పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే ఆగస్టు 19న విచారించిన సుప్రీం, ఎన్‌టీఏలో సంస్కరణలను సంస్థాగతం చేయాల్సిన అవసరం ఉందని గమనించింది. ఇందుకోసం రాధాకృష్ణన్ ప్యానెల్, నీలేకని కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి తీసుకున్న చర్యల గురించి తమకు తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. అంతకుముందు నీట్ ప్రశ్నపత్రం లీకేజీ దుమారం రేపిన వేళ కేంద్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యల్లో భాగంగా పరీక్షా విధానంలో సంస్కరణలపై సిఫార్సులకు కమిటీని ఏర్పాటు చేసింది. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని నేతృత్వంలో హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ఇందులో నందన్ నీలేకనితో పాటు మరో ఐదుగురు ఈ టాస్క్ ఫోర్సులో సభ్యులుగా నియమించారు. ఇస్రో మాజీ ఛైర్మన్ యస్. సోమనాథ్, ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ డైరెక్టర్ తపన్ డేకా, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ వి. కామకోటి, కేంద్ర విద్యాశాఖ మాజీ కార్యదర్శి అనితా కర్వాల్, లాజిస్టిక్స్, పరిపాలనా నిపుణుడు అమృత్ లాల్ మీనా ఉన్నారు.

**ప్రధాన బాధ్యతలు**

చీూ పరీక్ష వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడం పరీక్షల్లో సాంకేతిక భద్రతను బలోపేతం చేయడం పేపర్ లీకులు, మాల్‌ప్రాక్టీస్‌ను అరికట్టేందుకు కొత్త వ్యవస్థలు రూపొందించడం పరీక్షల నిర్వహణలో నిర్మాణాత్మక సంస్కరణలు సూచించడం డిజిటల్ భద్రత, అభ్యర్థుల ధ్రువీకరణ, డేటా రక్షణకు అత్యాధునిక సాంకేతిక పరిష్కారాలు సిఫార్సు చేయడం భవిష్యత్తులో జాతీయ స్థాయి పరీక్షలు పారదర్శకంగా, విశ్వసనీయంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించడం

## నందిగ్రామ్ ఉపఎన్నికల్లో 'దీదీ'కి షాక్

బంగాల్ రాజకీయాల్లో ఊహించని పరిణామం జరిగింది. ఉపఎన్నికలు జరగనున్న వేళ మమతా బెనర్జీకి ఎదురుదెబ్బ తగిలింది. నందిగ్రామ్ అసెంబ్లీ ఉపఎన్నిక బరిలో నుంచి బంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వర్గం అభ్యర్థి సంచిత ప్రధాన్ దేవ్ అనూహ్యంగా తప్పుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడానికి ఒక్క రోజు ముందు ఆమె తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. తమ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకున్న నేపథ్యంలో, నందిగ్రామ్ ఉపఎన్నికలో కాంగ్రెస్?కు తాము పూర్తి మద్దతు ఇస్తామని మమత ప్రకటించారు. తన వర్గం అభ్యర్థి పోటీ నుంచి తప్పుకున్న కొద్ది గంటలకే ఆమె ఈ ప్రకటన చేశారు. ఈ పరిస్థితుల్లో రాహుల్ గాంధీ, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తనకు సంఘీభావం ప్రకటించారని వెల్లడించారు. తామంతా కలిసికట్టుగా బీజేపీపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అక్టోబర్ 6న జరగనున్న ఉప ఎన్నికల కోసం మమతా నేతృత్వంలోని వర్గానికి 'మమతా ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' అనే పేరును 'ఫుట్‌బాల్ ప్లేయర్' గుర్తును ఎన్నికల సంఘం శుక్రవారం కేటాయించింది. అదే సమయంలో ప్రత్యర్థి అరూప్ రాయ్ నేతృత్వంలోని వర్గానికి 'డెమోక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్' పేరు 'ఎన్వలప్' (కవరు) గుర్తును కేటాయించింది. టీఎంసీ పేరు, ఎన్నికల గుర్తు విషయంలో ప్రత్యర్థి వర్గాల మధ్య తీవ్ర వివాదం నడుస్తున్న తరుణంలో ఎన్నికల సంఘం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే, తృణమూల్ కాంగ్రెస్‌కు సాంప్రదాయంగా ఉన్న ఎన్నికల గుర్తును తొలగించడాన్ని మమతా బెనర్జీ వర్గం తీవ్రంగా ఖండించింది. ఈసీ నిర్ణయం వెలువడిన కొన్ని గంటల్లోనే సంచిత ప్రధాన్ దేవ్ తన నామినేషన్ ఉపసంహరించుకోవడం బంగాల్ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**అసలేం జరిగింది?**

నందిగ్రామ్ నుంచి మమతా వర్గం తరఫున బరిలోకి దిగిన సంచిత ప్రధాన్ దేవ్ తన భర్త సత్యజిత్‌తో కలిసి బంగాల్ సచివాలయం 'నబన్న'కు వెళ్లారు. అక్కడ సీఎం సువేందు అధికారితో భేటీ అయ్యారు. సమావేశం ముగిసిన వెంటనే ఆమె తన నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారు. దీంతో ఉపఎన్నికలో నందిగ్రామ్ నియోజకవర్గంలో 'మమతా ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' వర్గానికి అభ్యర్థి లేకుండా పోయారు.

**'ప్రతిపక్షాలను విచ్ఛిన్న చేయడమే బీజేపీ లక్ష్యం'**

మరోవైపు, ఈ పరిణామాలపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలను విచ్ఛిన్న చేయడం, బలహీనపరచడమే బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందని మమత ఆరోపించారు. అలాగే, 28 ఏళ్లుగా ఉన్న తమ పార్టీ అధికారిక గుర్తును ఈసీ ఏ విధంగా స్తంభింపజేస్తుందని ప్రశ్నించారు. ఆ పరిణామాన్ని "ప్రజాస్వామ్యానికి చీకటి రోజు"గా మమతా అభివర్ణించారు. 'గత 28 ఏళ్లుగా, అంటే ఆరంభం నుంచి తమ వద్ద ఉన్న గుర్తును వారు (ఈసీ) ఎలా స్తంభింపజేయగలరు?' అని వ్యాఖ్యానించారు. అదే సమయంలో టీఎంసీలోని తిరుగుబాటు నేతలు బీజేపీకి పనిచేస్తున్నారని విమర్శలు గుప్పించారు. కేవలం బంగాల్‌లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా ఎన్నికలను అపహాస్యం చేసిందని ఆరోపించారు. నిన్నటి దాకా తమ పార్టీ గుర్తుపై ఎన్నికై గెలిచిన వారే నేడు అదే గుర్తును సవాల్ చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలోని రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ, "ముందు ఉద్ధవ్ ఠాక్రే పార్టీని, ఆ తర్వాత ఎన్‌సీపీని విచ్ఛిన్నం చేశారు. ఇప్పుడు మాపై పడ్డారు. టీఎంసీ పేరు, దాని గుర్తును నిలవనివ్వనని సువేంధు అధికారి గతంలోనే చెప్పారు. కానీ, వాళ్లు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ వారికి మేం తలవంచం" అని మమతా ఆరోపించారు. కాబట్టి, నందిగ్రామ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని, 'ఇండి కూటమిని బలోపేతం చేయడానికి' తమ పార్టీ నిర్ణయించిందని మమత స్పష్టం చేశారు.

## మోదీకి యూఏఈ అధ్యక్షుడు ఫోన్

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత ప్రధాని నరేంద్ర మోదీకి శుక్రవారం రోజు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రధాని మోదీ 76వ పుట్టిన రోజు (సెప్టెంబర్ 17) సందర్భంగా ఆయనకు యూఏఈ అధ్యక్షుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫోన్ కాల్‌లో ఇరువురు నేతలు పశ్చిమాసియా ప్రాంత పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇదే సమయంలో భారత్– యూఏఈ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపైనా చర్చించారు. ఈ మేరకు భారత ప్రధాన మంత్రి కార్యాలయం (ూమీూ) ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. మోదీ గురువారం రోజు 76వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా ఇరు నేతల మధ్య ఈ ప్రత్యేక సంభాషణ జరిగింది. పీఎంఓ ప్రకారం, ఈ సంభాషణ సందర్భంగా పశ్చిమాసియాలోని తాజా పరిస్థితులపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి, భద్రత, స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి అవసరమైన అన్ని ప్రయత్నాలలో తమ నిరంతర సహకారం, సమన్వయాన్ని కొనసాగించడానికి కట్టుబడి ఉన్నట్లు నేతలు పునరుద్ఘాటించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**జగిత్యాల కథలాపూర్ మహాన్ న్యూస్** కథలాపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీమతి పులి శిరీష హరిప్రసాద్ ఘనంగా సత్కరించారు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించిన గుండు విజయ్ కుమార్ తండ్రియల్ తో పాటు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న టి. మధు కుమార్ ( పీజీహెచ్‌ఎం, బొమ్మేన ), కే. శ్రీనివాస్ (పీఎస్‌హెచ్‌ఎం, పోతారం), టి. శ్రీనివాస్ (ఎస్జీటీ, దుంపేట), ఎమ్.సాయిరెడ్డి (ఎస్జీటీ, బొమ్మేన), పి. రవి (ఎస్జీటీ, పోసానిపేట)లను ఆమె శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీమతి పులి శిరీష హరిప్రసాద్ మాట్లాడుతూ. సమాజ నిర్మాణంలో మరియు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని కొనియాడారు. మన మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో విధి నిర్వహణ చేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఉత్తమ అవార్డులను కైవసం చేసుకోవడం కథలాపూర్ మండలానికే గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. అవార్డులు సాధించిన ఉపాధ్యాయులు మిగతా వారికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, రాబోయే రోజుల్లో మరింత మంది ఉపాధ్యాయులు ఇలాంటి ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దులూరు సర్పంచ్ ఎండి రజియాబేగం అజీమ్ వేములవాడ యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాసోజీ వంశీ లింగరావు ఎండి రెహన్ వార్డు మెంబర్ లైశెట్టి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీ సందర్శనతో శోభ సంతరించుకున్న అబ్దుల్లాపూర్ మోక్ష కర్ర గణపతి ఉత్సవాలు



మహాన్ న్యూస్ తెలుగు దిన పత్రిక తేదీ:18-09-2026,నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్ జిల్లా ఎస్పీ సందర్శనతో శోభ సంతరించుకున్న అబ్దుల్లాపూర్ మోక్ష కర్ర గణపతి ఉత్సవాలు గ్రామ ఐక్యతకు, అన్నదానానికి ఎస్పీ శర్మిల ప్రశంసలు అబ్దుల్లాపూర్, (నిర్మల్ జిల్లా): అబ్దుల్లాపూర్ గ్రామంలో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న మోక్ష కర్ర గణపతి నవరాత్రి ఉత్సవాలు గురువారం జిల్లా ఎస్పీ శ్రీమతి శర్మిల గారి రాకతో మరింత శోభ సంతరించుకున్నాయి. 11 రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగుతున్న ఈ ఉత్సవాలలో భాగంగా గణనాథుడిని దర్శించుకునేందుకు జిల్లా ఎస్పీ శర్మిల గారు గ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మోక్ష కర్ర గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు ఆమెకు ఘన స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు. ముందుగా ఆలయానికి చేరుకుని మోక్ష కర్ర గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఎస్పీ గారు గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతిరోజూ వందలాది మంది భక్తులకు అన్నదానం చేస్తున్న గ్రామస్తుల సేవా నిరతిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఆడపడుచులతో ఆత్మీయ పలకరింపు: అనంతరం గ్రామ ఆడపడుచులతో ఎస్పీ గారు ఆత్మీయంగా ముచ్చటించారు. అధికారిగా కాకుండా ఒక అక్కలా, చెల్లెల్లా వారితో కలిసిపోయి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి నవ్వుతూ సెల్ఫీలు దిగుతూ, ఎంతో సన్నిహితంగా గడపడంతో గ్రామ మహిళల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది. మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఏ సమస్య ఉన్నా నిర్భయంగా తెలియజేయాలని ఆమె భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ శర్మిల గారు మాట్లాడుతూ… "అబ్దుల్లాపూర్ గ్రామానికి రావడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ గ్రామ ప్రజల్లో ఉన్న ఐక్యమత్యం, కలిసిమెలిసి ఉండే గుణం నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి 11 రోజుల పాటు ఇంత పెద్ద ఎత్తున గణపతి సంబరాలను నిర్వహించడం గొప్ప విషయం. ముఖ్యంగా ప్రతిరోజూ అన్నదానం చేస్తూ ఆకలి అన్నవారికి అండగా నిలుస్తున్న మీ సేవా భావం చుట్టుపక్కల ఎన్నో గ్రామాలకు స్ఫూర్తిదాయకం. మీ గ్రామం ఇలాగే అభివృద్ధి పథంలో నడవాలని, ఎప్పుడూ ఇలాగే కలిసి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ రూరల్ సీఐ, సంబంధిత ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.- కల్లెడ సాయి నిర్మల్ జిల్లా, వీ౯ూా అధికార ప్రతినిధి

## దొడర్ణ రాము నాయక్ తండా 1 లో ఘనంగా ముగిసిన గణేష్ నిమజ్జన ఉత్సవాలు.

మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక.తేది: 18-9-2026. కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని డొదర్న రామ్నాయక్ తండా 1 లో గణేష్ నిమజ్జన ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ రకాల న్రత్యాలతో అంగరంగ వైభవంగా ఊరంతా తిరుగుతూ డిజె పాటలతో న్రుత్యాలు చేస్తూ చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ ఊరేగింపులో పాల్గొని గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ పోలీసు బందోబస్తు మధ్య సకాలంలో గణనాథుని నిమజ్జనం చేశారు.వఅఒ 1



## రామక్కపేటలో వినాయకుడికి ప్రత్యేక పూజలు



**మహాన్ న్యూస్, దుబ్బాక,సెప్టెంబర్ 18:** దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భారతరత్న యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ డాక్టర్ కొండా విటోభ హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్‌ను యూత్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డప్పు రాజు, సిద్ధుల కుమార్, బాబు, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని గణేష్ మండపాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్.



**మహాను న్యూస్ సెప్టెంబర్ 18 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సంజయ్ గాంధీ నగర్, జగదీర్ గుట్ట డివిజన్లో గణేష్ నవరాత్రుల సందర్భంగా పలువురి మండపాల ఆహ్వానం మేరకు బస్తీల మండపాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ఈ సందర్భంగా ఆయా మండపాల్లో కొలువుదీరిన గణనాథులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీశైలం గౌడ్ నిర్వాహకులు భక్తులతో ముచ్చటించి గణేష్ నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు విగ్నాన్లను తొలగించి ప్రజలందరికీ ఆయురారోగ్యాలు సుఖశాంతులు ప్రసాదించమని శ్రీ వినాయక స్వామిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**జగిత్యాల కథలాపూర్ మహాన్ న్యూస్** కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామంలో శుక్రవారం రోజున గ్రామ శాఖ అధ్యక్షులు తలారి మోహన్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం కాంగ్రెస్ శ్రేణులు టపాకాయలు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.

## హిందూ ఖడ్గం (తల్వార్) యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్నదానం.



**మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక.తేది:** 18-9-2026.కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు.నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని ధార్ కుబీర్ గ్రామంలోని ఖడ్గం ( తల్వార్) యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా గణనాథుడికి మహిళలు భక్తి శ్రద్ధలతో మంగళ హారతులతో పాటలు పాడుతూ నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేసి బాగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం యూత్ సభ్యులు అందరూ పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిన్నా పెద్దా తేడా లేకుండా వృద్ధులు, మహిళలు, పిల్లలు, యువకులు, గ్రామ ప్రజలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.వఅఒ 2

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551